ఏడిద, అర్తమూరు గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద, అర్తమూరు గ్రామాల్లో రూరల్ సిఐ శ్రీధర్, ఎస్ఐ చైతన్యకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు బుధవారం నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్లలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులతో కలిసి కవాతు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏడిదలో కవాతు చేస్తున్న పోలీసులు

ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

ప్రజాశక్తి-అమలాపురం

మిచౌంగ్ తుపాను మూలంగా సంభవించిన పంట నష్టానికి సంబంధించి ఇన్పుట్ సబ్సిడీ నష్టపరి హార నిధులను సిఎం జగన్ తాడే పల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి బుధవారం రైతులు బ్యాంక్ ఖాతాలకు జమ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుకు ఏ కష్టం వచ్చిన ప్రతి సారీ నేనున్నా నంటూ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు సత్వర ఉపశమనం కలిగిస్తోందన్నారు. అన్ని విధాలా బాసటగా నిలుస్తూ అన్నదాతను వెన్నుతట్టి ధైర్యాన్ని నింపుతోందన్నారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఇక్రాప్ బుకింగ్, రైతు భరోసా, వైఎస్ఆర్ పంటల బీమా వంటి విప్లవాత్మక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నూతన ఒరవడికి నాంది పలికి రైతు పక్షపాతిగా నిలిచిందన్నారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా ఏ సీజన్లో జరిగిన నష్టానికి అదే సీజన్లో పరిహారం చేతికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రబీ సీజన్ ఆరంభంలో సంభవించిన మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ జమ చేయడం జరిగిందన్నారు గత ఖరీఫ్ సీజన్లో పంట చేతికి వచ్చే తరుణంలో మిచౌంగ్ తుపాను విధ్వంసాన్ని సృష్టించిందన్నారు. గతేడాది డిసెంబర్ మొదటి వారంలో తుపా ను కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటలకు అపారంగా నష్టం వాటిల్లిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు మం డలాల్లో చేతికొచ్చినపంట తుపాను బారిన పడటంతో రైతులు నష్టపోయారన్నారు. వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ శాఖల బందాలు ఉమ్మడి గా పంట నష్టాలను లెక్కించడం జరిగిందన్నారు. ఆర్బికెల పరిధిలో పంట నష్ట వివరాలను, రైతులు, కౌలురైతుల జాబితాలను ప్రద ర్శించి సామాజిక తనిఖీ పూర్తి చేశారన్నా రు. జాబితాను పార దర్శకంగా రూపొం దించి సమర్పించడం జరిగిందన్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపో యిన రైతులకు రైతులను ఆదుకునేం దుకు

ఇన్పుట్ సబ్సిడీ నష్టపరిహార నిధులు విడుదల చేస్తున్న జాయింట్ కలెక్టర్, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు

మరోసారి అన్నదాతలకు సాయం అందించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు ఆ సీజన్ ముగియకుండానే పంట నష్ట పరిహారాన్ని అందజేస్తోందన్నారు. కోనసీ మ జిల్లాలో తుపాను ప్రభావంతో 23,379 మంది రైతులకు చెందిన 11,668.77 హెక్టార్ల విస్తీర్ణంలో వరి, ఉద్యాన పంటలు దెబ్బతినగా ఇన్పుట్ సబ్సిడీగా రూ.20 కోట్ల 25 లక్షలు నష్టపరిహారంగా జమ చేయడం జరిగిందన్నారు. వీటిలో వ్యవసాయ పరి పంటలకు సంబంధించి 19, 849 మంది రైతులకు చెందిన 10,503 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు దెబ్బతినగా ఇన్పుట్స్ సబ్సిడీగా రూ.17 కోట్ల 85 లక్షలు నష్ట పరిహారంగా అందించారన్నారు.

ఉద్యాన పంటలకు సంబంధించి 3,530 మంది రైతులకు చెందిన 1,164 హెక్టార్ల పంటలు దెబ్బ తినగా ఇన్పుట్ సబ్సిడీగా రూ.2 కోట్ల 39 లక్షలు నష్ట పరిహారంగా అందించ రన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు, సహాయ సంచాలకులు కె.నాగేశ్వరరావు, వెంకట రామారావు, హితకారిణి సమాజం చైర్పర్సన్ కాశీ బాల ముని కుమారి, పురపాలక సంఘ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జెడ్పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ. రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి-అమలాపురం

రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని మహిళా నేతలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్స కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐద్వా, సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ హోమ్ లో బండి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి కృష్ణవేణి, యుటిఎఫ్ నాయకురాలు చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్య పాన నిషేధం ప్రకటించి మాట తప్పిందని సమాజంలో నేడు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు ప్రధాన కారణం మద్యమేనని అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు భవాని, భువనేశ్వరి, అంగన్వాడి నాయకులు బేబీ గంగ రత్నం, ఆశ ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి, పాల్గొన్న మహిళా నాయకులు

ఉత్తమ ఉపాధ్యాయులతో యుటిఎఫ్ కార్యవర్గం

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు బొబ్బ జయశ్రీ బాలికల జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల యూటీఎఫ్ మహిళా అధ్యక్షురాలు సిహెచ్‌యస్‌విజి.శ్యామల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒలు పి.షాలెం రాజు, పి.సుబ్బరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ, స్వయం సమద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సాధికారతయే జాతి సాధికారతని, కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవ, త్యాగం కృషి అభినంద నీయమన్నారు.ఎంపిడిఒ మేరీ రోజ్ నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారే వెలుగు రేఖలని అన్నారు. అలాగే 15 మంది ఉత్తమ ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమానికి సత్యవేణి ముఖ్యవర్తగా వ్యవహరిం చగా మండల యుటిఎఫ్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జె.మనోజ్ కుమార్, రాష్ట్ర నాయకులు వైవివి రమణ, ప్రధానోపాధ్యాయులు వి.లక్ష్మణరావు, అఖిల, ప్రసన్న, సుచరిత, కనకదుర్గ, రజిని, ప్రభావతి, బేబీ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్‌ఎ సతీష్

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామాల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పలు గ్రామాలలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు నూతనంగా నిర్మాణం చేయబోయే పనులకు శంకుస్థాపనలు, నిర్మాణం పూర్తయిన భవనాలను, తాగునీటి ట్యాంకులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పూర్తిస్థాయి లో తాగునీరు అందించాలన్న లక్ష్యంతో జల్ జీవన్ మిషన్, ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో 100 వాటర్ ట్యాంక్ లు నిర్మిస్తూ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, ఆర్‌బికె ఛైర్మన్ నాతి సత్యనారాయణ, వైస్ ఎంపిపి సానబోయి నాగేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు18 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-మండపేట

రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బోటనీ, సివిక్స్, మ్యాథ్స్ పరీక్షలకు 18 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. ఈ పరీక్షలకు 208 మంది హాజరు కావలసి ఉండగా 190 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డివివిఎన్ఆర్.రెడ్డి తెలిపారు.

పేదలకు స్థిరాస్థిగా జగనన్న ఇంటి స్థలాలు

ప్రజాశక్తి-కొత్తపేట

పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు అందచేసిన ఇంటి స్థలాలు పేదలకు ఒక స్థిరాస్థిగా నిలవాలనే ఉద్దేశ్యంతో వైసిపి ప్రభుత్వం ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి అందిస్తుందని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. పేదలకు ఇంటి స్థలాలు అందచేయడానికి ఎంతో వ్యవప్రయాసలకోర్చి ప్రతిపక్షాలు సష్టించిన ఎన్నో అడ్డంకులను దాటుకుని నేడు నియోజకవర్గంలో 17000 మందికి పైగా లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు అందించామని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తెలియచేశారు ప్రతీ ఒక్కరికీ రిజిస్ట్రేషన్ చేసి ఇంటి స్థలం అందచేస్తామని దానిలో భాగంగా కొత్తపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో 2831 మంది లబ్ధిదారులకు వారి ఇంటి స్థలం రిజిస్టర్డ్ డాక్యుమెంట్ అందజేశామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నార్కెడిమిల్లి గ్రామంలోని టిడిపి యువ నాయకుడు బండారు సంజీవ్ బుధవారం సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో ఇంటింటికి వెళ్లి పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వివరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివద్ధి టిడిపి పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు బండారు సత్యానందరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో మౌలిక వసతులు కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత నిస్తున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం మామిడి కుదురు మండలం వైన్ తేయ బేసిన్ వాడ్రేవుపల్లి మీడియం డ్రయిన్‌పై హిమాన్షు శుక్లా రామసేతు వారధి నిర్మాణ పనులకు లూటుకుర్రు వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. అల్లవరం మం డలం సామంతకుర్రు గ్రామం నందు రామేశ్వర స్వామి వారి ఆలయం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులైన రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ముఖ ద్వారం, ధ్వజస్తంభం పునర్ని ర్మాణ పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేసి పనులను వారు ప్రారంభించారు. అల్లవరం మండలం కొమరగిరి పట్నం గ్రామపంచాయితీ పరిధి సీతారామపురం ప్రాంతానికి సంబంధించి జల జీవన్ మిషన్ ద్వారా మంజూరు అయిన ఓవర్ హెడ్ ట్యాంకు నకు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అల్లవరం మండలం నక్క రామేశ్వరం నందు ఎంపీ లాడ్స్ నిధులైన రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను వారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ నియోజకవర్గ పరిధిలో చాలావరకు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ కొన్ని అభివద్ధి పనులు నిధులు మంజూరు కాబడి శంకుస్థాపన దశలో ఉన్నాయని. ఆమె తెలిపారు కార్యక్రమాలలో శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, పి గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, జెడ్‌పి ఛైర్మన్ వి.వేణుగోపాలరావు, ఎంపిపి, ఇళ్ల శేషగిరిరావు ఎంపిటిసి సభ్యులు కె గౌతమి సర్పంచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు మండలం పాశర్లపూడి లంకలో హిమాన్షు శుక్లా రామసేతు వారధి నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రజాప్రతినిధులు

గ్రామీణ ప్రాంత రోడ్లకు..

మామిడికుదురు గ్రామీణ ప్రాంత రోడ్లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కలిపిస్తోందని ఎంపీ చింతా అనురాధ అన్నారు. పాశర్లపూడిలంకలో ఎం ఎల్ ఎ కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో హిమాన్షు శుక్లా రామ సేతు వారధి నిర్మాణ పనులకు ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, రాష్ట్ర రవాణా మంత్రి పినిప్ విశ్వ రూప్, జెడ్ పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ తో కలిసి ఎంపీ బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ఎపిఆర్ఆర్‌పి నిధులు రూ.కోటి 40లక్షలతో నిర్మించిన పాశర్లపూడిలంక-ఆదుర్రు సి సి రోడ్డును ప్రారంభించారు. బి. దొడ్డవరంలో ఎపిఆర్ఆర్‌పి నిధులు రూ.84లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎంఎల్ఎ, జెడ్‌పి ఛైర్మన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చిట్టిబాబు మాట్లాడుతూ దీర్ఘకాల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత కలిపించిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి కుసుమ వనజ కుమారి, జెడ్పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, సర్పంచ్‌లు టి.సూర్య ప్రకాశరావు, ఎ.తాతకాపు, కొనుకు ప్రేమ జ్యోతి నాగరాజు, బి.శ్రీనివాసరావు, సుందరనీడి రాజేష్‌కుమార్, చెల్లుబోయిన శివ రామ సుబ్రహ్మణ్యం, కొమ్ముల రాము సూరిసెట్టి బాబి, తులా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహాశివరాత్రికి ద్రాక్షారామ వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ప్రత్యేక దర్శనానికి ఉచిత దర్శనానికి ఏర్పాట్లు చేశామన్నారు. వృద్ధులు, వికలాంగులకు, చిన్నారులకు ప్రత్యేక దర్శనానికి, ఉచిత ప్రసాదం ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటుగా మహిళలకు ప్రత్యేక టెంట్లు, దుస్తులు మార్చుకునే గదులు, 24 గంటలు రక్షిత మంచినీటి సౌకర్యం దీంతోపాటుగా భక్తులకు మజ్జిగ సప్లై చేస్తున్నామన్నారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ క్యాంపులు దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. లడ్డు ప్రసాదాలకు రెండు కౌంటర్లు ఏర్పాటు చేశామని, సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు 40 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారన్నారు. కోటిపల్లి ఛాయా సోపేశ్వరాలయం వద్ద టెంట్లు ఏర్పాటు చేశామని ఆలయ ఇఒ శ్రీదేవి తెలిపారు. గౌతమి గోదావరి వద్ద స్నానం మాచరించే భక్తుల కోసం ప్రత్యేక బార్కేడ్లు ఏర్పా టు చేశామని, ఉచిత దర్శనం తో పాటు ప్రత్యేక దర్శ నాలు, ప్రసాదాలవిక్రయానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

మాట్లాడుతున్న ద్రాక్షారామ ఇఒ తారకేశ్వరరావు

భీమ క్రోసు పాలెంలో పర్యటించిన ఎంపీ బోస్

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

భీమక్రోసుపాలెం గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా ప్రభుత్వం తో మాట్లాడి అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ హామీ ఇచ్చారు భీమక్రోసుపాలెం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రముఖులను కలుసుకొని వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని తన కుమారుడు సూర్యప్రకాష్ ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని అందరి మద్దతు పార్టీకి ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యునితో కలిసి ఆయన గ్రామంలోని ఇంటింటికీ పర్యటించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ లావరాజు, ఎంపిటిసి సభ్యుడు యన్నం దేవి, పలువురు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త వేగుళ్ళ చైతన్య బాబు సహకారంతో నిర్మించిన గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు సమకూర్చిన సౌకర్యాలు వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ.30 లక్షల నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం దాత చైతన్య బాబు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు దాత చైతన్య బాబును, పట్టాభి రామయ్య చౌదరిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆనంద్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న పట్టాభి తదితరులు

పాదయాత్ర ప్రారంభిస్తున్న చింతలూరు టిడిపి నేతలు

టిడిపి విజయం కోసం నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి-ఆలమూరు

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని, కొత్తపేట ఎంఎల్ఎగా బండారు సత్యానంద రావు విజయం సాధించాలని కోరుతూ చింతలూరు నుంచి వాడపల్లి వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఈ పాదయాత్రను చేపట్టినట్లు చింతలూరు ఫణీంద్ర కుమార్ తెలిపారు. బాణసంచా కాల్పుల మధ్య యువ ఉత్సాహంతో పాదయాత్ర సాగించారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు వైట్ల గంగరాజు, నేత వైట్ల శేషుబాబు, టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి దండంగి మమత, మాజీ సర్పంచ్ వాకా సుబ్బలక్ష్మి, దొమ్మేటి రామకృష్ణ, శివన్నారాయణ, బుంగ శ్రీను, చనుమోలు గణేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

10న గురుకుల కళాశాల ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-మామిడికుదురు

ఎపి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల్లో అయిదో తరగతి, మరియు ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 10న పరీక్ష నిర్వహిస్తున్నట్లు నరేంద్రపురం గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పున్నం వేణు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయిద తరగతి ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు, ఇంటర్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు కొరకు వెబ్సైట్ నందు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరములకు 94937 84974 మరియు 86394 49733 లను సంప్రదించాలన్నారు.

కార్టూన్'నిజం'

రేషన్ బస్తాలపై మోదీ చిత్రం కోసం కోట్లు వ్యయం

బిసిలకు అండగా టిడిపి

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి ఎల్లప్పుడూ బిసిలకు అండగా వుంటుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. మంగళగిరిలో జయహోబిసి సభ అనంతరం జిల్లాలో పలుచోట్ల జరిగిన ఆ పార్టీనేతలు బుధవారం సమావేశాలు నిర్వహించారు. **మండపేట** స్థానిక ప్రయివేట్ కన్వెన్షన్ హాల్లో నియోజక వర్గ స్థాయిలో బుధవారం ఏర్పాటు చేసిన జయహో బిసి సభలో ఆయన ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదవారికి, బిసిలకు చేయూత నందించి వృద్ధిలోకి తీసుకువచ్చింది గత టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. గత ప్రభుత్వంలో బిసిలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉండి ఎంతగానో అభివృద్ధి చేసిందని, అయితే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసిలను అన్నివిధాలుగా అణగదొక్కిందని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు విడుదలచేసిన బిసి డిక్లరేషన్ లో బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్, బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం వంటి పలు పథకాలు ప్రవేశపెట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిసి సంఘ నాయకులతో పాటు పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు వాకచర్ల గుప్తా తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** మొదటి నుండి బిసిలకు అండగా నిలిచింది టిడిపియేనని కొత్తపేట నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద నియోజకవర్గ బిసి సెల్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిసి డిక్లరేషన్ సభలో టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ఆ వర్గాల అభివృద్ధికి సోపానాలని అన్నారు. . వైసిపి ప్రభుత్వం ఈ అయిదేళ్ల పాలనలో బిసిలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాసా సాగర్, కముజు వెంకటే శ్వర రావు, యల్లమిల్లి జగన్మోహనరావు, రెడ్డి తాతాజీ, కముజు గంగాధర రావు, అత్తిలి వెంకటేశ్వరరావు, నారాయణ, ఇళ్ల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బండారు సత్యానందరావు

టిడిపి నాయకులతో మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల

పాఠశాల్లో సోలార్ సిస్టమ్ ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో బుధవారం సోలార్ సిస్టమ్‌ను జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ ప్రారంభించారు. అంగర లో చదువుకున్న పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభ్యర్థన మేరకు సుమారు రూ.6.50 లక్షలు వెచ్చించి పాఠశాలకు 8 కెవి వాట్స్ సోలార్ సిస్టమ్ ను కార్పొరేట్ సామాజిక బాధ్యత మా మహామాయ ఇండస్ట్రీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అగర్వాల్ ఏర్పాటు చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు , వైసిపి స్టేట్ సేవాదళ్ జాయింట్ సెక్రటరీ చల్ల ప్రభాకర్ రావు , అంగర పడమర ఖండ్రిక గ్రామ సర్పంచులు వాసా కోటేశ్వరరావు,తిరునాటి ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్ శలా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు .

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు అధికారులు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచే కార్యక్రమాన్నిర్వహించారు. **అమలాపురం** కలుషిత అపరిశుభ్ర తాగునీటిని(త్రాగడం ద్వారా అనేక దుష్ప్రభావాలు ఎదుర్కొనవలసి వస్తుందని అందుకే ప్రతి గ్రామంలో ఉన్న తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్దేశిత కాలంలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో పరిశుభ్రం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న వేసవి దష్ట్యా 385 పంచాయతీల్లో ఉన్న 845 ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి రెగ్యులరైజ్ చేసేందుకు ఏడు నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి మండలంలో ఒక జిల్లాస్థాయి అధికారిని పర్యవేక్షణ కొరకు నియమించి ఇపిఆర్డిఓ ఆర్డబ్ల్యుఎస్ ఎఇ, ఎంపిడిఒ, తహశీల్దార్లతో బందాలను ఏర్పాటు చేశామన్నారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఒహెచ్ఎస్ఆర్ లు సంపులు క్లీన్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. **రామచంద్రపురం** మండలం లోని అన్ని గ్రామాల్లోనూ వేసవిని దష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పరిశుభ్రమైన తాగునీటిని ప్రజలకు అందించాలని, ట్యాంకులను పరిశుభ్రపరచాలని ఏ విధమైన లీకులు లేకుండా చర్యలు చేపట్టాలని, క్లోరినేషన్ చేసిన మంచినీళ్ల సరఫరా ద్వారా వ్యాధులు రాకుండా చూడవచ్చు అని ఆయన వ్యాఖ్యానించారు . ఈ మేరకు మండలంలోని ద్రాక్షారామ, వెల్ల గ్రామ పంచాయితీ లో గల మంచినీటి ట్యాంకులను, పైప్ లైన్ లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్వి..రామచంద్రమూర్తి, ఇఒపిఆర్డి సలట్ రాజు, గ్రామ కార్యదర్శులు రాయుడు మోహన్ రావు, వి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ప్రతి ఒక్కరికీ పరి శుభ్రమైన తాగునీరు అందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ముమ్మిడివరం పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ అధికారి (గ్రామ,వార్డు సచివాలయ నోడల్ అధికారి) కె. భీమేశ్వర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీల్లో గల 27 ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. పర్యవేక్షణలోమండల పరిషత్ అభివృద్ధి అధికారి కెవి.నరసింహారావు, తహశీల్దార్ బి.శ్రీను నాయక్ తదితరులుపాల్గొన్నారు. **అంబాజీపేట** అంబాజీపేట మండలంలో 30 ఒహెచ్ఎస్ ఆర్ ట్యాంకులను క్లోరినేషన్ చేసి పరిశుద్ధం చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మధుసూదనరావు, డ్వామా పీడీ బి.వి.రమణ, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ వలమయ్య, తహశీల్దార్ కమల కుమారి, ఇఒపిఆర్డి, ఇన్చార్జ్ ఎంపిడిఒ బి.మమత సందర్శించారు.పి.గన్నవరం మండల 20 గ్రామ పంచాయతీల పరిధిలో 39 (ఒహెచ్ఎస్ ఆర్)ట్యాంక్ లను క్లోరినేషన్ తో బుధవారం శుభ్రం చేయడం జరిగిందని ఎంపిడిఒ సి హెచ్ డి.త్రిశూలపాణి, తహశీల్దార్ ఎస్.ఇ.హుస్సేన్ తదితరులు తెలిపారు. **మండపేట** మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో బుధవారం చేపట్టిన మంచినీటి ట్యాంక ల క్లీనింగ్ స్పెషల్ డ్రైవ్ లో మండల అధికారులు ఒ.రామకృష్ణ, ఆర్ శ్రీదేవి, ఐదం రాజు, సురేష్, ఎం భాగ్యరాజులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దశ్య గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నియోజవర్గ ప్రత్యేక అధికారి ఎస్వి.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 17 గ్రామ పంచాయితీలలో గల 35 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రపరచు కార్యక్రమములో భాగంగా నియమించబడిన మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసారు. కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి యంవి.రామారావు, ఎడి. అగ్రికల్చర్, తహశీల్దార్, యం.వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** రానున్న వేసవి లో మండల పరిధిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ, ఆర్ డబ్ల్యుఎస్ సిబ్బంది సమన్వయం తో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఒ ఎస్.వేణు గోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 38 ఒ హెచ్ఎస్ఆర్ ట్యాంకులను ప్రమాణాల మేరకు శుభ్రం చేసి రక్షిత తాగు నీరు నింపామన్నారు. మండలాన్ని 4జోన్లుగా విభజించి ఎంపిడిఒ, తహశీల్దార్, ఇఒపిఆర్ డి, ఆర్డబ్ల్యుఎఇలను పర్యవేక్షకులుగా నియమించి ఆదేశాలు అమలు చేశామన్నారు.

మండపేట మండలంలో ట్యాంకుల క్లీనింగ్ ను పర్యవేక్షిస్తున్న అధికారులు

నేరాలు ఘోరాలు

బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

26 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం గ్రామంలో విఘ్నేశ్వర మోడ్రన్ రైస్ మిల్ లో బుధవారం విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 26.787 టన్నుల పిడిఎస్ బియ్యంతో పాటు 15 క్వింటాళ్ల విరిగిన బియ్యం, 50 క్వింటాళ్ల ఊక, 724 క్వింటాళ్ల ధాన్యం, 124.30 క్వింటాళ్ల రంగు మారిన ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రీజనల్ విజిలెన్స్ ఎస్పి ఎస్వి.సునంద్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలగతోడు చెందిన ఏడుకొండలు సురేష్, మోటర్ సైకిల్ పై పిడిఎస్ బియ్యాన్ని రైస్మిల్ కు తరలిస్తుండగా పక్కా సమాచారంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ఈ విషయం బయటపడిందన్నారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్లు యజమాని కర్రి దత్తాత్రేయ గురు కష్ణారెడ్డి, బియ్యం తరలిస్తున్న సురేష్ లపై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాల నాయుడు, నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, అలీషా తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ జక్కీ వేణుగోపాల్ అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 4వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరి మందులు కోసం ఆటో వేసుకుని కాకినాడ వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. అతడు వేసికెళ్లిన ఆటో గొంచాల గ్రామ చివరలో ఉన్నట్లు గుర్తించారు. అతని ఆచూకి తెలిస్తే సామర్లకోట పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం మల్లేపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు. హైవే పెట్రోలియం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దాపురం చెందిన గోపాలం, స్వామి అనే వ్యక్తులు మోటార్ సైకిల్పై రాజమహేంద్రవరం వెళ్లుండగా స్కూల్ బస్సు ఒక్కసారిగా మీదకు రావడంతో ఒక్కసారిగా మోటార్ సైకిల్ను సడన్ బ్రేకు వేశారు. దీంతో అదుపు తప్పి రోడ్డుపై పడిపోవడంతో ఇద్దరూ గాయాలపాలయ్యారు. వీరిని జగ్గంపేటలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఇద్దరికి జైలు శిక్ష

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇద్దరు పిల్లలు, భార్యను వదిలి వేరే మహిళతో కాపరం చేస్తున్న భర్తతోపాటు, ఆ మహిళకు కాకినాడ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైఆర్కె.శ్రీనివాస్ బుధవారం వెల్లడించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన పాము సుధారాణికి కాకినాడ సర్పవరం గ్రామానికి చెందిన పాము సుబ్రహ్మణ్యంతో 2007లో వివాహం జరిగింది. ఆ సమయంలో రూ.6 లక్షలతోపాటు, బంగారాన్ని కట్నంగా ఇచ్చారు. వారికి ఇద్దరు ఆడపిల్లల జన్మించారు. కొంతకాలానికి భర్త సుబ్రహ్మణ్యం మరో పి.నాగమణి అనే మహిళతో సంబంధం పెట్టుకుని భార్యను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేశాడు. దీంతో ఆమె స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ కేసుపై కోర్టు విచారించి బుధవారం భర్త సుబ్రహ్మణ్యానికి 3 సంవత్సరాల జైలు శిక్షతోపాటు, రూ.4 వేలు జరిమానా, పి.నాగమణికి నెల రోజులు జైలు శిక్షతోపాటు, రూ.1000 జరిమానా విధించారు. బాధితురాలు తరపున కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఎపిపి జి.విజయ వాదనలు వినిపించారు.

పేరవరంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని పేరవరం గ్రామంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.15 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన చిట్టురి కామేశ్వర రావుకు చెందిన సప్లై కంపెనీ ఉదయం ఒక్కసారిగా ఉన్నటువంటి మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఆటో, మోటార్ సైకిల్, మూడు జనరేటర్లు విలువైన టెంట్ హౌస్ సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి కారణాలు తెలియ రాలేదు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

8 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పురుషోత్తపట్నం ఏటిగట్టుపై పోలీసులు దాడి చేసి 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీతానగరం ఎస్ఐ రామకష్ణ తెలిపిన వివరాల మేరకు.. పోలీసులకు అందిన సమాచారం మేరకు పురుషోత్తపట్నం ఏటిగట్టుపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామ శివారు ఆర్చ్ వద్ద గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన పి.ముత్తు(43)ను పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి తూర్పుగోదావరి మీదుగా తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్టు సమాచారం ఉందన్నారు. ఈ క్రమంలో పురుషోత్తపట్నం మీదుగా గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులు దాడులు చేశారు.

గంజాయితో నిందితుడు

బిసి డిక్లరేషన్తో టిడిపి మోసం

ప్రజాశక్తి- రాజోలు

పాటి శివకుమార్

టిడిపి బిసి డిక్లరేషన్ పేరుతో మరోసారి బిసిలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని వైసిపి అధికార ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ వైసిపి పరిశీలకులు,రాష్ట్ర నెడ్ క్యాప్ డైరక్టర్ పాటి శివకుమార్ అన్నారు. బుధవారం సఖినేటిపల్లి లో తమ కార్యలయంలో పాటి శివ మాట్లాడుతూ చంద్రబాబు ఏరోజైనా మేనిఫెస్టోను అమలు చేశారా అని ప్రశ్నించారు. బిసిలను ఓటు బ్యాంకుగానే వాడుకున్న వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు బిసిలను చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. ప్రతి ఐదేళ్లకొకసారి బిసిలను మోసగించడం చాలా సులభం అని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. టిడిపి ఆశయాలు లక్ష్యాలు మాజీ సిఎం ఎన్టిఆర్తోనే కనుమరుగైపోయాయని అన్నారు. ఎన్టిఆర్ ఆశయాలను తుంగలో తొక్కి ఓట్ల కోసం ఆయన పేరు మాత్రం చంద్రబాబు జపం చేస్తారన్నారు. బిసిలను నమ్మించి దగా చేసిన పార్టీ టిడిపి అని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి సిఎం జగన్ హయాంలో బిసిలు సగర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నారన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మధుర శేషమ్మ(ఫైల్)

ఉప్పలగుప్తం పంచాయతీ మధుర పేటకు చెందిన శతాధిక వృద్ధురాలు మధుర శేషమ్మ (100) బుధవారం వయోభారంతో మృతి చెందింది. ఆమె భర్త సోమన్న గతంలోనే మృతి చెందారు. శేషమ్మకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మనుమలు, మనవరాళ్ళు కలిపి 13 మంది ఉన్నారు. 17 మంది ముని మనుమలు, ముని మనవరాళ్ళు ఉన్నారు. శతాధిక వృద్ధురాలు శేషమ్మ మృతికి గ్రామస్తులు సంతాపం తెలిపి గ్రామంలో పెద్ద దిక్కును కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు.

లబ్ధిదారులకు ఇల్లు పట్టాలు పంపిణీ చేస్తున్న పిల్లి సూర్య ప్రకాష్

1,700 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని లయిన్స్ కళ్యాణ మండపంలో "నవరత్నాలు పేదలందరికీ ఇల్లు" ఇంటి స్థల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో 1700 మందికి ఇల్లు పట్టాలను నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ చేతుల మీదగా పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇల్లు కట్టించిన ఘనత సిఎం జగన్కి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, వైస్ చైర్ పర్సన్లు చింతపల్లి నాగేశ్వరావు, కొలమూరి శివాజీ , మున్సిపల్ చీఫ్ విప్ వాద్రేవు సాయి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వివిధ వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు , పట్టణ నాయకులు , ఇళ్ల పట్టా లబ్ధిదారులు పాల్గొన్నారు.

పట్టణంలో కాపు నాయకుల సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలోని కాపు నాయకులు సమావేశం బుధవారం తొగరు మూర్తి ఆధ్వర్యం లో నిర్వహించారు. నియోజవర్గంలోని3 మండలాలు, పట్టణ కాపు నాయకులు హాజరయ్యారు. వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ కు తమ మద్దతు తెలిపారు. సమావేశంలో తొగర మూర్తి మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేద కాపు కుటుంబాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. జగనన్నకు కృతజ్ఞతగా రాబోయే ఎన్నికలలో సూర్య ప్రకాష్ కి తమ సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలిపుతూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ కాపులంతా పిల్లి సూర్య ప్రకాష్ కి మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశంలో వైసిపి పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు పెంటపాటి శ్రీనివాస్ పోతంశెట్టి గోపాలకృష్ణ, ఉండి సత్తిబాబు,తొగరు సుబ్బారావు, భూదేటి శ్రీనివాస్, కాజులూరు మండలం వర్రే రాము, సలాది నానాజీ,యాళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

టిక్కెట్ దక్కకపోతే ఇండిపెండెంట్గా పోటీ

నవ భారత ట్రస్ట్ చైర్మన్ రేవతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, ఒకవేళ టిక్కెట్ దక్కకపోతే ఇండిపెండెంట్గా నైనా పోటీ చేస్తానని నవభారత గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ చైర్మన్ అంగాడి రేవతి పేర్కొన్నారు. బుధవారం కాట్రేనికోన మండలం రాజానగరం లో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముమ్మిడివరం నియోజ కవర్గంలో పలు ప్రాంతాల్లో సరైన రోడ్ల సౌకర్యం ఇప్పటికే ఏర్పాటు కాలేదని సరైన వైద్య సౌకర్యాలు ప్రజలకు అందడం లేదని ఆమె ఆరోపించారు. తన తండ్రి సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉండేవారిని అయితే ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆయన ఆశయాలు నెరవేర్చడం కోసం ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం ఇతర సమాజ హిత కార్యక్రమాల ద్వారా సేవ చేయడానికి ముందుకు వచ్చానని ఆమె వివరించారు. చట్టసభల్లో స్థానం కల్పిస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందన్న ఆలోచనతోనే తాను రాజకీయ ప్రవేశం చేయడం జరిగింద న్నారు. ఈ విషయంలో తన కుటుంబం ఎంతగానో ప్రోత్సహించిందని పేర్కొన్నారు.

ఘనంగా సంగమేశ్వరస్వామి రథయాత్ర

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామంలో సంగమేశ్వర స్వామి రథయాత్ర బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని బల్లగేటు సెంటర్ వద్ద రూ7.50 లక్షలతో నిర్మించిన స్వామివారి ముఖద్వారాన్ని ఎంఎల్సి తోట త్రిమూర్తులు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదంతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 107 సంవత్సరాలుగా రథయాత్ర సంప్రదాయబద్ధంగా నిర్వహించండం ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

'సుభాష్కు టిక్కెట్ ఇస్తే గెలిపించుకుంటాం'

ప్రజాశక్తి-రామచంద్రపురం

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి సభ్యులు

రామచంద్రపురం లో టిడిపి టిక్కెట్ వాసంశెట్టి శుభాష్ కు ఇస్తే అందరం కలిసి కట్టుగా గెలిపించుకుంటామని పలువురు టిడిపి కార్యకర్తలు వ్యాఖ్యానించారు. ఈ మేరకు ద్రాక్షారమ పైండా వారిసత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానికేతర్లకు ఇక్కడ టిక్కెట్ ఇవ్వరాదని పలువురు విమర్శిస్తు న్నారని అన్నారు. అయితే రాజోలుకు చెందిన వేణుకు ఇక్కడి టిక్కెట్ ఇచ్చినప్పుడు అందరం సహకరించామన్నారు. అదే విధంగా సమస్యలపై నిరంతరం పోరాడే సుభాష్ కు సీట్ ఇస్తే ఇక్కడ తప్పనిసరిగా గెలిపిస్తామన్నారు అదేవిధంగా దళితులు సుభాష్ను వ్యతిరేకిస్తున్నారు అంటూ పలువురు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారని, అయితే దళితులకు శిరోముండనం కేసులో నిందితుడు తోట త్రిమూర్తులు తనకు ఎప్పుడూ శత్రువేనని వ్యాఖ్యానించిన ఎంపీ బోసు నిందితులతో చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతున్నారని దళితులు ఈ విషయాన్ని గమనించాలని టిడిపి సభ్యుడు మేడిశెట్టి ఇజ్రాయిల్ తెలిపారు. సుభాష్ ఏ వ్యక్తికి ఏ వర్గానికి వ్యతిరేకం కాదని ఒక అభ్యర్థి గెలవాలంటే అన్ని కులాలు వర్గాలు సహకరించాలని సుభాష్ కు అన్ని వర్గాల మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో భీమ్ సైనిక్ స్టేట్ అధ్యక్షుడు, మేడిశెట్టి ఇశ్రాయేలు,కాజులూరు మండలం టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కోట తాతబ్బాయి, కోలంక సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజ్, శివల ఎంపిటిసి సభ్యుడు వాసంశెట్టి నాగమణి శ్రీనివాస్, నాయకులు పెంకె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి మూడు రోజుల పాటు ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-రామచంద్రాపురం

కోటిపల్లి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు పలు రహదారుల్లో ట్రాఫిక్ మళ్లించినట్లు రామచంద్రపురం డిఎస్పి బి.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటిపల్లి గ్రామంలో యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలు ప్రవేశించే మార్గములను దారి మళ్ళించడమైనదన్నారు. రావులపాలెం నుంచి యానాం ఏటిగట్టు మీదుగా పోవు వాహనాలు అన్నీ కూళ్ల గ్రామము దుర్గమ్మ గుడి దగ్గర వంతెన మార్గము వైపుగా అనగా పామర్రు, గంగవరం గ్రామాల వైపుగా దారి మళ్లిస్తున్నామన్నారు. యానాం నుంచి రావులపాలెం ఏటిగట్టు మీదుగా పోవు వాహనాలు అన్నీ కోట గ్రామం నుంచి గంగవరం, పామర్రు గ్రామాల వైపుగా దారి మళ్లించామన్నారు. కాకినాడ నుంచి అమలాపురం వైపుగా గోదావరి పంటి మీద ప్రయాణం చేయు వాహనాలు పాత కోట ఏటిగట్టు/ దంగేరు గ్రామం వైపుగానూ, దారి మళ్ళించామన్నారు. దీనితోపాటుగా అమలాపురం నుంచి కాకినాడ వైపుగా గోదావరి పంటి మీద ప్రయాణం చేయు వాహనములు ముక్తేశ్వరం నుంచి యానం వైపుగా దారి మళ్లించామన్నారు. .ప్రయాణికులు ఈ నాలుగు రోడ్లలోనూ దారి మళ్లింపును గమనించి పోలీసు వారికి సహకరించవలసినదిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అంగరలో కమ్యూనిటీ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగరలో ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన పద్మశాలి కమ్యూనిటీ భవనాన్ని బుధవారం అమలాపురం ఎంపీ చింత అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ రెడ్డి పాలనలో గ్రామాల అభివద్ధికి , అన్ని వర్గాల ప్రజల అభివద్ధికి ప్రత్యేక కషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఎల్సి తోట త్రిమూర్తులు తనయుడు తోట పథ్వీరాజ్, జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు , గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యుడు అడ్డాల శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు.

ముసలమ్మ అమ్మవారి జాతరకు విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

కలవచర్ల గ్రామదేవత ముసలమ్మ అమ్మవారి జాతరకు ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీమురళీకష్ణ సంస్థల అధినేత, దాత వంటిపల్లి పాపారావు కమిటీకి విరాళం అందజేశారు. అలాగే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ పెద్దలు పాపారావుకి ఘన స్వాగతం పలికారు. జాతర, తీర్థ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రాజ్యమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులో రూ.4.10కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ బుధవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలతో పారదర్శకపాలన అందుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రజావసరాలపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేసిందన్నారు. నేడు రూ.4.10 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతానికి ఇన్చార్జిగా పంపిన 40 రోజుల్లోనే సుమారు రూ.35 కోట్లతో పలు పనులను ప్రారంభించామని తెలిపారు. సచివాలయాలు, ఆర్బికెలు, వెల్నెస్ సెంటర్లతో పాటూ అంతర్గత రహదారులు, డ్రెయినేజీలను నిర్మిస్తున్నామన్నారు. అనంతరం మంత్రి బొమ్మూరు రాఘవేంద్రనగర్లోని అంగనవాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, ఎఇ సంపత్కుమార్, ఎఒ భీమరాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి, ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగరలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఎంఎల్ఏ వేగుళ్ల జోగేశ్వరరావు, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ పర్యటించారు. జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్బికెలు ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలోని చంద్రవరంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను తలారి వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిపాటి శ్రీరామ్మూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు చెల్లింకల దుర్గామల్లేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

టిడిపి, జనసేన విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరాజు

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బైపాస్ రోడ్ లో నూతన పార్టీ కార్యాలయంలో బుధ వారం నియోజకవర్గ టిడిపి జన సేన పార్టీల విస్తృతస్థాయి సమావేశం నిర్వ హించారు. సమావేశం పట్టణ అధ్యక్షుడు దోమ్మేటి రమణ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి, జనసేనల ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మరియు అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు వ్యవస్తను అడ్డు పెట్టుకొని అరాచక పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ సమావేశానికి ముందు నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కాశి వారి తూము సెంటర్ వద్ద అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి దాట్ల సుబ్బరాజు పుల మాల వేసి ఎన్నికల ప్రచార శంఖారావాన్ని ప్రారంబించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటీ దొరబాబు, ములపర్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఏ అశోక్

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

యానాం కనకాలపేటలోని ఆదిఆంధ్ర పేటలో ప్రజా పనుల శాఖకు చెందిన సుమారు రూ.21.30 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులను త్వరితగతిన, నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంఎల్ఏను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఒఒ మునిస్వామి, పిడబ్ల్యుడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ల నాగరాజు, పిల్లి భాస్కర్, బొడ్డు ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా 'ధనలక్ష్మి' వార్షికోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం గోపాల్ నగర్లోని రామరాజు గార్డెన్లో ఉన్న ధనలక్ష్మి కళ్యాణలక్ష్మీ అమ్మ ప్రథమ వార్షికోత్సవం ఆలయ నిర్వహకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అలంకరించిన వాహనంపై అమ్మవారిని మేళ తాళాలతో ప్రధాన రహదారుల గుండా ఊరేగించారు. గారిడీ, కోబ్రా డాన్సులతోపాటు, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన జనపనార ఉత్పత్తులపై శిక్షణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం, ఆత్మ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు జనపనార ఉత్పత్తులపై నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. కార్యక్రమంలో 15 మంది గ్రామీణ మహిళలు, యువ ఔత్సాహిక రైతులు పాల్గొనానరు. జనపనారతో చేసిన బ్యాగులు, టిఫిన్, లంచ్ బ్యాగులు, సెల్ఫోన్ బ్యాగులు, ఆఫీస్ ఫైల్స్ వంటి తయారీపై శిక్షణ ఇచ్చామని కెవికె హెడ్ డాక్టర్ విఎస్జిఆర్.నాయుడు తెలిపారు. ప్రస్తుత కాలంలో జనపనార ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. చివరి రోజు బొమ్మూరులో పి.అమరావతి పర్యవేక్షణలో గ్రామీణ మహిళలకు చీరలపై స్క్రీన్ ప్రింటింగ్పై శిక్షణ ఇచ్చారు. ఆత్మ పీడీ వై.జ్యోతిర్మయి, మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం సాధికారత దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం గ్రామీణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యాన పంటల అధికారి జెవిఆర్.సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

[illegible]

KAKINADA MUNICIPAL CORPORATION
WALK-IN-INTERVIEW

Roc. No.7170/2008/F1 Dt.05-03-2024

For the posts of Staff Nurse and Pharmacist (Purely on Contract Basis) to work at First Referral Unit Hospital, Jagannadhapuram, Kakinada.

S.No.	Post Name	Category	Qualifications
1	Staff Nurse (Women)-1 post	ST (W)	1. Intermediate and General Nursing and Mid-wifery Course or 2. MPHA 18 months and General Nursing & Mid-wifery course or 3. B.Sc Nursing / M.Sc. Nursing from recognized Nursing Institute 4. Must be registered with Andhra Pradesh Nursing Mid-wifery Council registration with latest
2	Pharmacist 1 post	General	Intermediate and Diploma in Pharmacy or Higher qualification and must be registered in A.P. Pharmacy Council

Interested and Eligible Candidates may attend the Walk-in-Interview to be held at 3.00 PM on 11-03-2024 at Health Officer Chamber, Municipal Corporation, Nehru Bala Bhavan, Gandhi Nagar, Kakinada along with filled in application form, attested copies of testimonials & Bio-data.

For further details contact in Public Health Section, Municipal Corporation, Nehru Bala Bhavan, Gandhi Nagar, Kakinada during the office working hours & days.

Sd/- ADDITIONAL COMMISSIONER
MUNICIPAL CORPORATION, KAKINADA